ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.10.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశంలో యువత ఆవిష్కరణలు, సాంకేతికత విషయంలో అత్యుత్తమంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు రియాద్‌లో సమగ్ర దౌత్య మిషన్‌ను ప్రారంభించారు.
3. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరాధారమైన ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించిన తీరు ఆ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని వెల్లడిస్తోందని బీజేపీ ఆరోపించింది.
4. తూర్పు స్పెయిన్‌లోని వాలెన్సియా ప్రాంతంలో వరదల కారణంగా 51 మంది మరణించారు.

PM-INNOVATION

మన దేశంలో యువత ఆవిష్కరణలు, సాంకేతికత విషయంలో అత్యుత్తమంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గితూబ్ CEO థామస్ దోమ్కే సోషల్ మీడియా పోస్ట్ ను ప్రధానమంత్రి పంచుకున్నారు. ప్రపంచంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని దోమ్కే ప్రశంసించారని అన్నారు. భారతదేశం మరింత ముందుకు వెళ్లి కృత్రి మేధాని ఒక ప్రధాన సాధనంగా మలుచుకుని AI ని ఉపయోగించి పలు వ్యవస్థలను రూపొందించడం ద్వారా పురోగతి సాధిస్తున్నారి దోమ్కే అన్నారు.

PIYUSH GOYAL-SAUDI ARABIA

వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు రియాద్‌లో సమగ్ర దౌత్య మిషన్‌ను ప్రారంభించారు,

ఉన్నత స్థాయి సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా భారత్-సౌదీ సంబంధాలలో గణనీయమైన పురోగతిని సాధించారు. భవిష్యత్ పెట్టుబడి సదస్సు చర్చల్లో మంత్రి పాల్గొన్నారు. ఆ తర్వాత రియాద్‌లోని లులు హైపర్ మార్కెట్‌లో 'లులు వాలి దీపావళి' ప్రారంభోత్సవం, రెండు దేశాల మధ్య పెరుగుతున్న సాంస్కృతిక బంధాలను ప్రతిబింబించిది. మంత్రివర్గ ఎజెండాలో వ్యూహాత్మక భాగస్వామ్య మండలి కీలక సమావేశం కూడా జరుపుతారు. సౌదీ ఇంధన మంత్రితో ఆర్థిక, పెట్టుబడి సమావేశానికి పీయూష్ గోయల్ సహ-అధ్యక్ష వహిస్తారు. సౌదీ పరిశ్రమ, ఖనిజ వనరుల మంత్రి బందర్ అల్ ఖొరాయెఫ్, పెట్టుబడుల శాఖ మంత్రి ఖలీద్ అల్-ఫాలిహ్‌లతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్, సౌదీ అరేబియా మధ్య సాంస్కృతిక, దౌత్య సంబంధాలను పటిష్టం చేస్తూ ప్రవాస భారతీయులతో ఇష్టాగోష్టి కార్యక్రమం జరుగుతుంది.

RAILWAY:

దీపావళి, ఛట్ పూజా పండుగల సమయంలో అదనపు రద్దీని ఎదుర్కోవడానికి దక్షిణ మధ్య రైల్వే ముఖ్యమైన జంక్షన్ల నుండి వివిధ గమ్యస్థానాలకు 850 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. అదనపు రైల్వే పోలీసు బలగాలు, రైలు టీసీలు, తదితర  సిబ్బందిని నియమించామని, అదనపు బుకింగ్ కౌంటర్లను కూడా ప్రారంభించామని రైల్వే సీనియర్ అధికారులు తెలిపారు. పండుగ సీజన్‌లో అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణీకుల ఇతర సౌకర్యాలతో పాటు అదనపు వెయిటింగ్ ఏరియా కూడా పెంచినట్లు చెప్పారు.

SECURITY AIRPORT:

హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భద్రతను పెంచారు. మూడు విమానాలలో బాంబు, పేలుడు పదార్థాలు ఉన్నట్లు అధికారులకు సమాచారం అందడంతో మ మూడు విమానాలను సీఐఎస్ఎఫ్ సిబ్బంది తనిఖీ చేశారు. చెన్నైకి వెళ్తున్న రెండు విమానాలు, చెన్నై నుంచి వచ్చిన మరో విమానంలో పేలుడు పదార్థాలు ఉన్నాయో లేదో

తనిఖీ చేశారు. ఇది నకిలీ సమాచారమని సిఐఎస్ఎఫ్ విధ్వంసక నిరోధక బృందాలు ప్రకటించాయి. గత కొన్ని రోజులుగా ఆర్ఐ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు కాల్స్ పెరుగుతున్న సంగతి తెలిసిందే.

BJP-CONGRESS EC
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరాధారమైన ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించిన తీరు అధికార దాహంతో ఆ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని వెల్లడిస్తోందని బీజేపీ ఆరోపించింది. ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో ఆ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ సుధాన్షు త్రివేది మాట్లాడుతూ... రాజ్యాంగ సంస్థలను అణగదొక్కడానికి, అగౌరవపరచడానికి కాంగ్రెస్ ప్రయత్నించడం దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్య సంస్థలపై విశ్వాసం లేకపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బట్టబయలు చేసిందని అన్నారు. భారత వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ఎంతటికైనా సిద్ధపడుతుందని త్రివేది ఆరోపించారు. భారత ప్రజాస్వామ్య పునాదులను అణగదొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టించే ప్రయత్నాలకు కేవలం ఎన్నికల కమిషన్‌కే కాకుండా ఈ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని త్రివేది అన్నారు. ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించి కాంగ్రెస్ చేసిన ఆరోపణలను నిరాధారమైనవని పేర్కొంటూ ఎన్నికల సంఘం నిన్న తిరస్కరించింది.

PCC CASTE CENSUS:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 6 నుంచి చేపట్టనున్న కుల గణనకు పూర్తి సహకారం అందించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం గాంధీభవన్‌లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు అన్ని విధాలా కృషి చేయాలని కోరారు. ఈ మేధోమథన సమావేశానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు

పలువురు మంత్రులు, పార్టీ ఎంపీలు, శాసనసభ్యులు హాజరయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ కుల గణనను విజయవంతంగా నిర్వహిస్తే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. కుల గణన మన రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలను పరిరక్షించడంతోపాటు అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు మార్గం సుగమం చేస్తుందన్నారు.

ADD PCC CASTE CENSUS:

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం తన బాధ్యత అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కింది స్థాయిలో కుల గణన చేస్తున్న అధికారులతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. కుల గణన కోసం రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు 33 మంది పరిశీలకులను నియమించాలని సూచించారు. వచ్చే నెలాఖరులోగా కుల గణనను పూర్తి చేసి భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. కుల గణన ఆరోగ్య తనిఖీ వంటిదని, సామాజిక న్యాయం ఆధారంగా ప్రభుత్వ ఆదాయాన్ని పంచేందుకు మార్గం సుగమం చేస్తుందని గమనించారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలని పార్టీ కార్యకర్తలను కోరారు.

SPAIN-FLOODS

తూర్పు స్పెయిన్‌లోని వాలెన్సియా ప్రాంతంలో వరదల కారణంగా 51 మంది మరణించారు. నిన్న కురిసిన కుండపోత వర్షాల కారణంగా పెద్ద సంఖ్యలో కార్లు వరదలో కొట్టుకుపోయాయి, రైలు మార్గాలు, ప్రధాన రహదారులకు తీవ్ర అంతరాయం కలిగింది. పలు రోడ్లు, పట్టణాలు నీటిలో మునిగిపోయాయి. ఈ ప్రాంతంలోని ప్రజలు అవసరం లేని ప్రయాణాలు రద్దు చేసుకోవాలని, అత్యవసర పనులకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని అధికారులు

సూచించారు. వాలెన్సియా ప్రాంతంలోని చివాలో నిన్న కేవలం ఎనిమిది గంటల్లో 491 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది - ఇది మొత్తం ఒక సంవత్సరంలో కురిసే వర్షానికి సమానమని స్పెయిన్ వాతావరణ విభాగం AEMET తెలిపింది. వరదల కారణంగా మాడ్రిడ్, బార్సిలోనా నగరాలకు రైళ్లు రద్దయ్యాయి. ఈ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో విద్యా సంస్థలు మూతపడ్డాయి, ఇతర సేవలు నిలిచిపోయాయి. స్పెయిన్ అత్యవసర ప్రతిస్పందన దళాలు దాదాపు వెయ్యి మంది సైనికులు - సహాయ, రక్షణ చర్యల్లో పాల్గొంటున్నారు.

KANDA EXPRESS – DELHI

ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ఉల్లిపాయల డిమాండ్‌ను తీర్చడానికి 840 మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలతో కందా ఎక్స్ ప్రెస్ రైలు ఈరోజు మహారాష్ట్రలోని నాసిక్ నుండి ఢిల్లీలోని కిషన్‌గంజ్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య కందా ఎక్స్ ప్రెస్ ద్వారా గత వారం 1,600 మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలను తీసుకువచ్చిన తర్వాత ఢిల్లీ-ఎన్‌సిఆర్‌కు రైలులో ఉల్లిపాయలను రవాణా చేయడం ఇది రెండవసారి అని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. మార్కెట్‌లో ఉల్లిపాయలు అందరికి అందుబాటులో ఉంచేందుకు ఆజాద్‌పూర్ మండిలో వీటిని పంపిణి చేయనున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.